07ATP17_07ATP17.qxd 17-06-2024 PM 11:44 Page 1



## సమస్యలపై సమిష్టిగా పోరాటం చేద్దాం

**- ఎరుకుల సంఘం మండల అధ్యక్షులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం**
**- త్వరలోనే ఏకలవ్య విగ్రహ ప్రారంభోత్సవ తేదీన ప్రకటిస్తాం**



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ పెద్దలు

**కంబదూరు, జూన్ 17 ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని మల్లేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతంలో సోమవారం ఎరుకుల సామాజిక కుల సోదరులతో కంబదూరు గ్రామ మేజర్ పంచాయితీ సర్పంచి ఎరుకుల పద్మావతి తిమ్మప్ప ఎరుకుల సంఘం మండలాధ్యక్షుడు ములకనూరు ఎరుకుల సుబ్బారాయుడు సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఎరుకుల కుల సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యతతో సమిష్టిగా పోరాటం చేసి, సమస్యలను పరిష్కరించుకుని కుల సోదరుల సామాజిక అభివృద్ధికి పాటు పడదామని చర్చించుకున్నారు. అదే విధంగా మండలం కేంద్రంలో పావగడ రోడ్డులో పాత పెట్రోల్ బంక్ కూడలిలో అందరి సహకారంతో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఏకలవ్య విగ్రహ ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని త్వరలో ఏర్పాటు చేసుకునే విషయమై మాట్లాడుకున్నారు. ఈ సమావేశంలో ములకనూరు సత్తి, ఎర్రబండ వెంకటేషులు, మంగళకుంట మారెన్న, అండేపల్లి జయరాం, కుర్లపల్లి మారెన్న, అక్కులప్ప, దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్....



ప్రత్యేక ప్రార్ధనల కోసం ఈద్గాకు తరలి వెళ్తున్న ముస్లీం సోదరులు

**డి.హీరేహాళ్, జూన్ 17 ప్రభాతవార్త:**

ముస్లీం సోదరులు పవిత్రమైన బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ముస్లీం సోదరులు ఉదయమే ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేసుకున్నారు. మండల పరిధిలోని ఓబుళాపురం, పులకుర్తి, సోమలాపురం, నాగలాపురం తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు బక్రీద్‌ను పురస్కరించుకొని ప్రార్ధనలు జరుపుకున్నారు. ముస్లీం మత పెద్దలు ప్రార్ధనల అనంతరం బక్రీద్ విశేషంను తెలియజేశారు. ప్రత్యేక ప్రార్ధనకోసం ఖాసీంపీరా తదితరులు ముస్లీం సోదరులు ఈద్గాకు తరలి వెళ్లారు.

## ఈద్గా ప్రారంభోత్సవం



ఈద్గా ప్రారంభోత్సవ సందర్భంగా సన్మానం

**డి.హీరేహాళ్, జూన్ 17 ప్రభాతవార్త**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సోదరులు తెదేపా నాయకులతో కలిసి ఈద్గాను ప్రారంభించారు. సోమవారం డి.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామంలో ఆ గ్రామ బూత్ కమిటి కన్వీనర్ శోమన్నగౌడ్, మాజీ ఎంపిటిసి రాజు తదితరులతో కలిసి ముస్లీం సోదరులకు అత్యంత పవిత్రమైన ప్రార్ధన స్థలం ఈద్గాకు ప్రారంభోత్సవం గావించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ముస్లీం సోదరులకు ఈద్గా నిర్మాణం కోసం స్థలం కేటాయించడం జరిగింది. తిరిగి కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా నేడు ముస్లీం సోదరులకు పవిత్ర మైన బక్రీద్ సందర్భంగా ముస్లీం పెద్దలు ప్రారంభించి అందుకు తోడ్పాటు అందించిన తెదేపా గ్రామస్థాయి నాయకులను ఈద్గా ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కే.మహేష్, పి.రామాంజినేయులు, ఓకేఆర్ మల్లికార్జున, కే.వన్నూరుస్వామి, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక యువ రైతు మృతి



కురుబ ఎరిస్వామి ఫైల్ ఫోటో

**బెలుగుప్ప, జూన్ 17 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలోని కాలవపల్లి గ్రామానికి చెందిన కురుబ ఎరిస్వామి (30) అతని తోటలో టమోట, కరిపుచ్చకాయ, కళింగర లాంటివి సాగు చేయడం వల్ల పూర్తిగా నష్టం రావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగిన మృతి చెందినట్లు అతని భార్య ప్రియాంక తెలిపారు. కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శివ తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి....

**రాయదుర్గం రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:**



ఆంజినేయులు ఫైల్‌ఫోటో

మండల పరిధిలోని డి.కొండాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలా మరియు గ్రామంలో చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న ఆంజినేయులు(48) విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం గొర్రె పిల్లలకు పచ్చగడ్డి తీసుకొస్తానని వెళ్లి ఒక తోటలో విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. గొర్రె పిల్లలకు పచ్చి గడ్డి తీసుకొస్తానని రైతు పొలంలోకి వెళ్లిన మనిషి సాయంత్రం అయినా రాకపోవడంతో పలుచోట్ల వెతికామని స్థానికులు గుర్తించి పొలంలో విద్యుత్ శాఖతో చనిపోయి నట్లు గుర్తించామన్నారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించి మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## పశువులు వాహనాలకు అడ్డగించి డబ్బులు వసూలు చేసినవారపై చర్యలు తీసుకోండి

**గోరంట్ల జూన్ 17 ప్రభాతవార్త**

గోరంట్ల బిజెపి నాయకుల పేర్లు చెప్పి పలువురు పశువుల వాహనాల తరలించుతున్న రైతులనుండి అక్రమ వసూలు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకువాలని గోరంట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు బిజెపి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి తెలిపారు. అనంతపురం సంత నుండి ఎద్దులను తరలిస్తున్న రైతుల వద్ద నుండి గోరంట్ల సమీపంలో గుమ్మయ్యగారిపల్లి క్రాస్ వద్ద వాహనాలను అడ్డగించి రైతులనుండి డబ్బులు వసూలు చేసినట్లు రైతులు నాగరాజు,దస్తగిరి,తమ దృష్టికి తీసుకువచ్చారని అలా అక్రమంగా బిజెపి నాయకులు పేరు చెప్పి వసూలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి, వెంకటాచలం, లక్ష్మినరసప్ప,హరికృష్ణ తదితరులు ఫిర్యాదు చేసినవారిలో ఉన్నారు.

## హత్య చేసిన నిందితుడు అరెస్టు....




వివరాలను విలేఖరికి వెల్లడిస్తున్న డిఎస్పీ

**రాయదుర్గం, జూన్ 17 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో చికెన్, మద్యం ఇవ్వలేదని కోపంతో బండరాయితో మురడప్పను రాయితో తలపై మోది హత్య చేసిన సంఘటనలో ముద్దాయి హరిజన చిన్నబాబు (యేసురాజు)ను సోమ వారం సాయంకాలం అరెస్టు చేసినట్లు డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. సోమ వారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించి వివ రాలను వెల్లడించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మురడి గ్రామంలో మురడప్ప హత్య కేసులో నింధితుడిని 24గంటల లోపే అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. హరిజన మురడప్ప గ్రామంలో ఆంజినేయ స్వామి దేవాలయంలోను మరియు చుట్టు పక్కల ఉన్న అంగళ్లలో పనిచేసుకుంటూ జీవనం కొనసాగించే వాడన్నారు. ఆంజినేయస్వామి దేవాలయం పనిచేసుకొని మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆలయం వెనుక ఉన్న చిన్న వాటర్ ట్యాంకు దగ్గర చికెన్ చేసుకుంటూ ఉండేవాడన్నారు. ఆ సమయంలో ముద్దాయి హరిజన చిన్న బాబు(యేసురాజు) మురడప్ప వద్దకు పోయి తనకు తాగడానికి డబ్బులు కావాలని, తనకు కూడా చికెన్ వండి పెట్టాలని గోడవ పెట్టుకున్నాడన్నారు. తన వద్ద డబ్బులు లేవని చెప్పడంతో అక్కడే ఉన్న బడరాయితో మురడప్ప తలపై బాదడంతో తీవ్ర రక్త శ్రావమై అక్కడిక్కడే మరణించాడన్నారు. తరువాత హరిజన చిన్నబాబు(యేసురాజు) అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. మురడప్ప పినతల్లి హరిజన పెన్నక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేశామని తెలిపారు. కేసు దర్యాప్తులో బాగంగా రాబడిన సమాచారం మేరకు సోమవారం సాయంకాలం 5గంటల సమయంలో డి.హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామ బస్‌స్టాండ్ వద్ద ముద్దాయి హరిజన చిన్నబాబు(యేసురాజు)ను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. ముద్దాయి గ్రామంలో బలవంతంగా డబ్బులు కావాలని, తనకు కూడా చికెన్ వండి పెట్టమని అడగంతో అందుకు నిరాకరించడంతో రాయితో కొట్టి చంపి వేసినట్లు నేరమును ఒప్పుకొన్నాడని తెలిపారు. ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద నుండి నేరమునకు ఉపయోగించిన రాయిని స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఒక్కరోజులోనే హత్య కేసును చేదించడంతో కృషి చేసిన రాయదుర్గం రూరల్ సీఐ జి.ప్రసాద్‌బాబును మరియు డి.హీరేహాళ్ ఎస్పై గురుప్రసాద్‌రెడ్డిని మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఐపిఎస్ మరియు కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సీఐలు ప్రసాద్‌బాబు, శ్రీనివాసులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

**రాయదుర్గం, జూన్ 17 ప్రభాతవార్త**

రాయదుర్గం పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ముస్లీం సోదరులు సోమవారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా పట్టణంలో ఉన్న ముస్లీం సోదరులు ఉదయాన్నే తలంటిస్నానాలు ఆచరించి ఐఖ్యమత్యంతో పట్టణంలో ఊరేగింపుగా బయలుదేరి పట్టణ సమీపంలోని బళ్లారి రోడ్డు, బిటిపి రోడ్డు, కణేకల్లు రోడ్డు తదితర ప్రాంతాల వద్ద ఈద్గాల వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఈద్గా వద్ద మత పెద్దలు బక్రీద్ పండుగ విశిష్టతలను అందరికి తెలియజేశారు. ప్రార్ధనలు అనంతరం ముస్లీం సోదరులు ఒక్కరినొక్కరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న బండి క్రిష్టప్ప



ఎమ్మెల్యే కాలవ మనవడు నామకరణ వేడుకల్లో బండి

**డి.హీరేహాళ్, జూన్ 17 ప్రభాతవార్త**

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మనవడు నామకరణ వేడుకల్లో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పాల్గొన్నారు. సోమవారం రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం సమీపంలోని మద్దానేశ్వరస్వామి కళ్యాణమండపంలో జరిగిన ఈ వేడుకలకు ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, సభ్యులు, మిత్రులతో కలిసి ఎమ్మెల్యే కుమారుడు తక్ష్ కాలవ శ్రీనివాసులు నామకరణ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

**వధూవరులను ఆశీర్వదించిన బండి....**



అనంతరం గుమ్మఘట్ట మండలంలోని చెరువుదొడ్డి గ్రామంలో జరిగిన కొత్తకోట సన్న ఓవయ్య వారి పిలుపు మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను హరీష, కావ్యలను ఆశీర్వదించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్దలింగప్ప, అజయ్‌టైలర్ రఘు, ట్రాక్టర్ తిప్పేస్వామి, గుంటమేస్త్రీ మారెన్న, హనుమంతు, మిత్రుడు చిరు వ్యాపారి గాజుల భీమరాజులు ఉన్నారు.

## భక్తి శ్రద్దలతో బక్రీద్

**కంబదూరు, జూన్ 17 ప్రభాతవార్త**



ప్రార్తనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

కంబదూరు మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగను ముస్లిం సదోరులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా వారు పలు చోట్ల ర్యాలీగా వెళ్లి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం బక్రీదు విశిష్టత గురించి ముస్లిం మత పెద్దలు హితబోధ చేశారు. ప్రధానంగా మండల కేంద్రంలోని అన్ని మసీదుల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఘన స్వాగతం



గుడిలో నుంచి పూజలు నిర్వహించి బయటకు వస్తున్న పయ్యావుల కేశవ్, ఇతర ప్రజా ప్రతినిధులు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 17 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశకి అనంతపురం జిల్లా సరిహద్దుల్లో అఖండ స్వాగతం లభించింది. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సోమవారం జిల్లా సరిహద్దులైన గుత్తి మండలంలోని సుంకులమ్మ గుడి వద్దకు ఆర్థిక శాఖ మంత్రి చేరుకున్నారు. సుంకులమ్మ గుడి వద్ద కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి, గుంతకల్లు గుమ్మనూరు జయరాం, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుంకులమ్మ గుడిలో అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుత్తి పట్టణానికి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. గుత్తి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఆస్పత్రికి వచ్చే రోగులకు సౌజన్యంతో వైద్యసేవలు అందించాలి



ఆరోగ్యశాఖ అధికారుల సభలో ప్రసంగిస్తున్న విమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ టి.గంగాధరగౌడ

**బళ్లారి, జూన్17, ప్రభాతవార్త**

విమ్స్ ఆస్పత్రితోపాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు చికిత్స కోసం వచ్చే రోగులకు సౌజన్యంతో వ్యవహరించి సరైన చికిత్సతో ఔషధాల సేవలు అందించాలని, ఇందుకోసం వైద్యవిద్యాశాఖ, జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలు సంయుక్తంగా కార్యం నిర్వహించాలని విమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ టి.గంగాధరగౌడ తెలిపారు. విమ్స్ పాలనాభవనం సభా భవనంలో బళ్లారి జిల్లా వైద్య విద్యాశాఖ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖల అధికారులతో సంయుక్తంగా జరిగిన సభలో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి చికిత్స కోసం విమ్స్‌కు రోగుల్ని పంపిన సందర్భంలో ముఖ్యంగా గర్భిణీ మహిళలను సకాలంలో పంపేందుకు కుటుంబ సభ్యులు తీసుకుని వచ్చేందుకు ప్రాధాన్యమిచ్చేందుకు వారికి ఉచిత అంబులెన్స్ కోసం 108 నంబర్‌కు ఫోన్ చేసేలా అవగాహన కల్పించాలన్నారు. డీహెచ్ఓ డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో రెండు సార్వజనిక ఆస్పత్రులు, ఆరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో, 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలకు అవసరమైన చక్కటి సౌలభ్యాలు కల్పించినట్లు, తీవ్రంగా ఉన్న గర్భిణీ మహిళలను ఆశా కార్యకర్తల వెంట పంపడం జరుగుతుంది. తల్లిదండ్రులు కూడా ఈ సందర్బంలో సహకరించాలని, ఇప్పటికే గర్భిణీ మహిళలకు, శిశువులకు అత్యవసర చికిత్స అవసరమైతే ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి హెచ్చుస్థాయిలో నిఘా వేసి ఉంచుతున్నట్లు చెప్పారు. విమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.మంజునాథ్, ఆయా విభాగాల హెచ్ఓడీలు డాక్టర్ కృష్ణ, డాక్టర్ దుర్గప్ప, డాక్టర్ వీరేంద్రకుమార్, డాక్టర్ యోగేష్, డాక్టర్ బసవరాజ్, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ చంద్రశేఖర్ తదితర వైద్యులు, జిల్లా ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బళ్లారిలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ ఆచరణ



ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపినప్పటి దృశ్యం

**బళ్లారి, జూన్17, ప్రభాతవార్త**

ముస్లీం సోదరుల పవిత్ర పండగ అయిన బక్రీద్ సందర్భంగా సోమవారంనాడు స్థానిక ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు జరిగాయి. వేలాది మంది ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు. త్యాగ బలిదానాల ప్రతీకగా బక్రీద్ పండగను ఆచరించడం జరుగుతుందని ముస్లీం మతగురువు ఖాజీగులామ్ సిద్ధిఖీ తెలిపారు. పవిత్ర గ్రంథమైన ఖురాన్‌లోని అంశాలను నిత్య జీవనంలో ముస్లీం సోదరులు పాటించి పరమతబేధం లేకుండా తోటి మనుషులతో కలిసిమెలిసి ఉండాలని ఉద్బోధించారు. ఇదే సందర్భంలో బక్రీద్ ఆచరణ ప్రాధాన్యం గురించి ముస్లీం సోదరులకు సవివరంగా తన ప్రసంగంలో చెప్పారు. ఈ సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సయ్యద్‌నాసీర్ హుసేన్‌లు సామూహిక ప్రార్థనల్లో పాల్గొని ముస్లీం సోదరులను పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు హుమయూన్‌ఖాన్, మహానగరపాలికె ప్రతిపక్ష నాయకుడు ఇబ్రహీంబాబు, కార్పొరేటర్లు మించు శీన, ప్రభంజన్‌కుమార్, నూర్‌అహ్మద్, అర్షద్, సమీర్, నాయకులు ఆయాజ్‌అహ్మద్, మున్నా తదితర నాయకులు, ముస్లీం సోదరులు నమాజులో పాల్గొన్నారు.

## మంత్రి పయ్యావులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



మంత్రితో సమావేశమైన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

**ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త**

ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని మంత్రి నివాసంలో సోమవారం రాత్రి 10.15 గంటలకు మంత్రి పయ్యావుల కేశవ్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్చం అందించిన వారిలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న తదితరులు ఉన్నారు.

## బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న పరిటాల శ్రీరామ్



ప్రార్థనల్లో పాల్గొన్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం రూరల్, జూన్ 17 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గ తేదేపా ఇన్‌చార్జ పరిటాల శ్రీరామ్ బక్రీద్ పండుగను పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలో గల ఈద్గా మైదానంలో ముస్లిం మైనార్టీల మత పెద్దలతో కలిసి ప్రార్థనలో పాల్గొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**చేనేత సమస్యలను తప్పక పరిష్కరిస్తాం..**



చేనేతల సమస్యలను వింటున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం పట్టణంలో చేనేత సమస్యలను తప్పక పరిష్కరిస్తామని పరిటాల శ్రీరామ్‌తెలిపారు. ఈ సందర్భంగా వారు 17వ వార్డులో చేనేత నాయకులతో ఇంటింటా తిరిగి చేనేత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఫిబ్రవరిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నారా భువనేశ్వరి నిజం గెలవాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. ఆమె చేనేత కుటుంబాలను పరామర్శించడం జరిగిందని అధజకారంలోకి రాగానే వారికి అండగా ఉంటాం అన్న భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. ఆ క్రమంలో భాగంగా చేనేతలను కలవడం జరిగిందని, చేనేత కుటుంబాలను పరామర్శించి, వారి సమస్యను తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు చట్టా లక్ష్మినారాయణ, పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్, సంద రాఘవ, జింకా పురుషోత్తం, బీరే శ్రీనివాసులు, అధిక సంఖ్యలో చేనేత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలు

**-ఈద్గా మైదానంలో ముస్లీంల సామూహిక ప్రార్థనలు**



ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లీం సోదరులు

**ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త**

త్యాగాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సోమవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. స్థానిక ఈద్గా మైదానంలో ముస్లీంలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్ద ఖతీబ్‌సాబ్ మూట్లాడుతూ తమవద్దనున్న సంపదనైనా, ఆహారాన్నైనా లేనివారికి పంచాలని చెప్పడమే బక్రీద్ పండుగ మనకిచ్చే సందేశమని దాన్ని ప్రతిఒక్కరూ పాటించాల్సిన అవసరముందన్నారు. ఏ మతమైనా, ఏ గ్రంధమైనా దేవుడు ఒక్కడే, తోటి వారిని ప్రేమించు..చేతనైనంత సాయం చెయ్యమని చెబుతున్నాయని వాటిని ఎవ్వరూ మరువరాదన్నారు. అల్లా దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రార్థనలకు హాజరైన ముస్లీం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ సురేష్‌బాబు, ఎస్ఐ రాఘవేంద్రప్ప ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## నేడు ధర్మవరంకు మంత్రి సత్యకుమార్ యాదవ్

**- స్వాగతం పలికేందుకు భారీగా ఏర్పాట్లు చేసిన అభిమానులు, కార్యకర్తలు**

**ధర్మవరం, జూన్ 17 ప్రభాతవార్త**



మంత్రి సత్యకుమార్ యాదవ్

నేడు ధర్మవరంకు వైద్య, కుటుంబ సంక్షేమం, వైద్య, విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ధర్మవరం నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా భారీ ఎత్తున స్వాగతం పలకడానికి ఎన్డీయే కూటమి నాయకులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ధర్మవరం నియోజకవర్గం తేదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరవుతారని మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు అనంతపురం నుంచి బయల్దేరి బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి నుంచి ఫోర్ వీలర్‌లో ర్యాలీగా బయల్దేరి బత్తలపల్లి మీదుగా ధర్మవరం నియోజకవర్గంలోకి సత్యకుమార్ యాదవ్ చేరుకుంటారన్నారు. అందులో భాగంగా ధర్మవరం మండలం గొట్లూరు వద్ద నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో ధర్మవరం పట్టణంలోకి మంత్రి సత్యకుమార్‌ను ఆహ్వానించడం జరుగుతుందని పార్టీ శ్రేణులు తెలిపారు.

**ధర్మవరం పట్టణంలో మంత్రి పర్యటన షెడ్యూల్ :**

మొదటగా కదిరి గేట్ వద్ద ను న్న చేనేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అక్కడి నుంచి దిమ్మెల సెంటర్ మీదుగా తేరు బజారు నుంచి పట్టణంలో గల ప్రముఖ దేవాలయమైన దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి కళాజ్యోతి సర్కిల్ మీదుగా ధర్మవరం పట్టణంలో గల మారుతి నగర్‌లో నూతనంగానిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి చేతుల మీదుగా మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గంలో గల ప్రజలు ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



ముస్లింలు నమాజ్ చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త**

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం ముస్లింల పవిత్రమైన ఈదుల్ అదా బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్బంగా ఈద్గా మైదానాలతో పాటు పలు మసీదుల్లో సామూహిక ప్రార్థనలు, నమాజ్ గావించారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందని మతపెద్దలు పేర్కొన్నారు.

